ఆలయానికి విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న లక్ష్మీనారాయణ

మల్లాపూర్: ఓల్డ్ మల్లాపూర్‌లోని ఈదమ్మ దేవాలయ అభివృద్ధికి మల్లాపూర్ డివిజన్ బీఆర్‌ఎస్ నేత లక్ష్మీనారాయణ రూ. 51 వేల విరాళం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. తీగుళ్ల శ్రీనివాస్‌గౌడ్, అచ్చగోని శంకర్‌గౌడ్, నరేందర్, నర్సింగ్, గణేష్, కుమార్, యాదగిరి తదితరులున్నారు.

మట్టి గణపతికి భూమిపూజ



మౌలాలి : డివిజన్ దీన్‌దయాల్‌నగర్‌లోని గణ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయకునికి ఆదివారం భూమిపూజ చేశారు. స్థానిక కార్పొరేటర్ సునీత ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఏటా మట్టిగణపతిని ప్రతిష్ఠించి, పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని నిర్వాహకులు తెలిపారు. అసోసియేషన్ ప్రతినిధులు శ్రవణ్‌కుమార్, నవీన్, కాంగ్రెస్ నేతలు సంపత్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



అమ్మవారిని దర్శించుకున్న బొంతు దంపతులు

కుషాయిగూడ: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవాల సందర్భంగా ఆదివారం గ్రేటర్ మాజీ మేయర్ పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ శ్రీదేవి దంపతులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు వారిని ఘనంగా సత్కరించారు.

అల్లుకున్న తీగలు !



మల్కాజిగిరి: మల్కాజిగిరి చౌరస్తాలో విద్యుత్ స్తంభాలకు తీగలు పాకి ప్రమాదకరంగా మారాయి. హైటెన్షన్ లైన్ ఉన్న పోల్‌తో పాటు సెంట్రల్ లైటింగ్, మరో విద్యుత్ స్తంభానికి గత కొద్ది రోజులగా తీగలు అల్లుకున్నాయి. దీనిపై విద్యుత్ అధికారులు స్పందించి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆలయ నూతన ఉత్సవ కమిటీ



బోడుప్పల్: చెంగిచర్లలోని కొండ పోచమ్మ దేవాలయ నూతన ఉత్సవ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్‌గా జంగయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా నీలం శ్రీనివాస్, ఆలయ శాశ్వత కమిటీ సభ్యులుగా మల్లేష్‌యాదవ్, జోగిరెడ్డి, పర్వతాలు, మహేందర్‌రెడ్డి, నరేందర్, ఉపాధ్యక్షులుగా అశోక్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఉపేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, యుగందర్ ఎన్నికయ్యారు. ఏడాది పాటు కమిటీ పనిచేస్తుందని, ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామన్నారు.

గంజాయి నిందితుల రిమాండ్

ఘట్‌కేసర్: గంజాయి సేవిస్తున్న వారిని ఘట్‌కేసర్ పోలీసులు ఆదివారం రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో ఓ ఇంట్లో గంజాయి సేవిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఇంటిని సోదా చేశారు. ఇంట్లో గంజాయి సేవిస్తున్న అరవింద్ (25), ఉదయ్‌కిరణ్ (22), కార్తీక్ (19), శివ (22), వినోద్ (23)ను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 460 గ్రా. గంజాయి, 2 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరచగా.. రిమాండ్ విధించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

కీసర: రామలింగేశ్వర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమ్ పటేల్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్‌పటేల్ చేతుల మీదుగా విద్యార్థులకు నోట్‌బుక్స్, మెరిట్ అవార్డులను అందజేశారు. సంఘం అధ్యక్షుడు మహేందర్ పటేల్, వెంకటేశ్వర్‌పటేల్, కోశాధికారి రమేష్ పటేల్, సభ్యులు సురేష్, శ్రీనివాస్, వెంకన్న, లక్ష్మణ్, నరేష్, భాస్కర్, కృష్ణ, రాజలింగం, రమేష్, నవీన్, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలిక వసతులేవి ?

అభివృద్ధి పనుల జాప్యంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు



అసంపూర్తి పనులతో గాంధీనగర్ కాలనీ

బోడుప్పల్: నగర పాలక సంస్థ పరిధిలోని చెంగిచర్ల గాంధీనగర్ కాలనీలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. కాలనీ ఏర్పడి 25 ఏళ్లు దాటినా కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటి వరకు పూర్తిస్థాయి డ్రైనేజీ పనులు చేపట్ట లేదు. ప్రధాన రహదారి తప్పా.. మిగతా రహదారులన్నీ గుంతలమయమయ్యాయి.

5 రోజులకోసారి నీటి సరఫరా

తాగునీటి సరఫరా 5 రోజులకోసారి రావడంతో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. డ్రైనేజీ నిర్మాణం కూడా సక్రమంగా లేకపోవడంతో వర్షం పడితే కాలనీలోకి వరద నీరు చేరి లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లు మునిగిపోతున్నాయని చెబుతున్నారు.

60 గజాల చొప్పున పట్టాల మంజూరు

చెంగిచర్ల గ్రామంలో 25 ఏళ్ల క్రితం గాంధీనగర్ ఏర్పడింది. అప్పటి మంత్రి దేవేందర్‌గౌడ్ సర్వేనంబరు 13లోని 14 ఎకరాల ప్రభుత్వ స్థలంలో 500 కుటుంబాలకు ఒక్కొక్కరికీ 60 గజాల చొప్పున పట్టాలు మంజూరు చేశారు. ప్రస్తుతం రాష్ట్రానికి చెందిన అన్ని జిల్లాలకు చెందిన వారు నివాసం ఏర్పాటు చేసుకుని నివాసం ఉంటున్నారు.

అసంపూర్తిగా పనులు

కాలనీలో ఉన్న శివాలయం నుంచి నాగయ్య ఇంటి వరకు మాత్రమే డ్రైనేజీ పనులు చేపట్టారు. కాలనీలోని మిగతా భాగంలో డ్రైనేజీ పనులు పూర్తి కాలేదు. కాలనీ డ్రైనేజీ సాఫీగా వెళ్లేందుకు అవుట్‌లెట్ లేదు. దీంతో వర్షాకాలం ఎగువ కాలనీల నుంచి వచ్చే వరద నీరు తమ కాలనీని ముంచెత్తుతుందని దిగువ ప్రాంత వాసులు వాపోతున్నారు.

ఆగిపోయిన రిజిస్ట్రేషన్లు

గాంధీనగర్ కాలనీ రిజిస్ట్రేషన్లు గడిచిన నాలుగేళ్ల నుంచి ఆగిపోయాయి. దెబ్బతిన్న ఇళ్లను తిరిగి నిర్మించుకోవాలన్నా.. మున్సిపల్ అధికారులు అనుమతులు ఇవ్వడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడం లేదని చెబుతున్నారు.

బస్తీలపై చిన్నచూపు

పేదల బస్తీల పట్ల అధికారులు, గత పాలకులు చిన్న చూపు చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2024 డిసెంబరులో రూ.50 లక్షలతో ప్రధాన రహదారి పనులు చేపట్టారు. మిగతా రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. తాగునీరు మాత్రం 5 రోజులకోకసారి వస్తున్నాయి. అవి కూడా లో ప్రెషర్‌తో వస్తున్నాయి. దీంతో నీళ్ల సరిపోక ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు.

రిజిస్ట్రేషన్ పునరుద్ధరించాలి



గత నాలుగేళ్లుగా మా కాలనీలో రిజిస్ట్రేషన్‌లు ఆగిపోయాయి. అధికారులు, నాయకులు చొరవ తీసుకుని తిరిగి పునరుద్ధరించాలి. సొంతిళ్లు ఉండి అత్యవసర పరిస్థితుల్లో అమ్ముకుందామనుకున్నా.. అమ్ముకోలేని పరిస్థితి. రిజిస్ట్రేషన్లు ఆగిపోవడంతో అనుమతులు, ఇంటి నెంబర్లు ఇవ్వడం లేదు. విద్యుత్ మీటర్లు కూడా ఇవ్వడం లేదు. సంబంధి త అధికారులు స్పందించి రిజిస్ట్రేషన్లను తిరిగి పునరుద్ధరించాలని కోరుతున్నాం.

– నాగయ్య, గాంధీనగర్

మౌలిక సదుపాయాలు కల్పించాలి..



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే నిధులతో మా కాలనీని అభివృద్ధి చేయాలి. కాలనీ ఏర్పడి 30 ఏళ్లు కావస్తున్నా.. మౌలిక సదుపాయాలు లేవు. ఎగువ కాలనీల నుంచి, పారిశ్రామిక వాడ నుంచి వరద నీరు మా కాలనీలోకి వస్తున్నాయి. అక్కడ నుంచి డ్రైనేజీ నీరు వెళ్లేందుకు అవుట్‌లెట్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

– శంకర్, గాంధీనగర్

దర్గాలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి



ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిని కలిసిన మౌలాలి దర్గా ముజవార్స్

మౌలాలి : ప్రసిద్ధి చెందిన మౌలాలి దర్గాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని దర్గా ముజవార్స్ (నిర్వాహకులు) కోరారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ నేత వంశీముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని ఆదివారం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మౌలాలి గుట్టపైన ఉన్న దర్గాకు ఎలక్ట్రికల్ మీటర్, డ్రైనేజీ వ్యవస్థ, పవర్‌బోర్ ఏర్పాటు తదితర అంశాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. స్పందించిన ఆయన సంబంధిత విద్యుత్, జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ నేతలు వంశీముదిరాజ్, మహ్మద్‌ఉస్మాన్, షరీఫ్, జుబైర్, దర్గా ముజవార్స్ సాయిద్, షౌకత్ అలీ, అర్షద్, జకీర్, బబ్బు తదితరులున్నారు.

కనుల పండువగా శ్రీవారి కల్యాణం





కుషాయిగూడ: శ్రవణ నక్షత్రం సందర్భంగా ఆదివారం మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్, మంగాపురం కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి కల్యాణం కనుల పండువగా జరిగింది. ఈ వేడుకల్లో 25 మంది జంటలు పాల్గొన్ని స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ.బీ రవీంద్రరెడ్డి, జ్యోతి, ఉదయ్, కిరణ్‌కుమార్, ఎల్లవ్వ, అనిల్‌కుమార్, సమ్మయ్య, మల్లికార్జున్, నవీన్‌కుమార్‌గౌడ్, అర్చకులు రామాచార్యులు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో శ్రీవారి కల్యాణం ముడుంబై వెంకట రమణాచార్యులు, తులసీ రమణాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతినెలా రెండో ఆదివారం శ్రీవారి కల్యాణం నిర్వహిస్తున్నామని ఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, క్లర్క్ సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి ప్రదర్శన



ఉప్పల్ మినీ శిల్పారామంలో ప్రదర్శనతో కళాకారులు

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చంద్రశేఖర్ శిష్యబృందంచే నిర్వహించిన కూచిపూడి ప్రదర్శన ఆకట్టుకుంది. ఆదివారం థిమాటిక్ ఎగ్జిబిషన్ రెండోరోజు సందర్శకులతో కళకళ లాడింది.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడిపల్లి: 11కేవీ పెద్దమ్మగుడి ఫీడర్ పరిధిలో పీఎంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11చెంగిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. వినియోగదారులు సహకరించాలని ఏఈ హరినాథ్ సగ్గు ఓ ప్రకటనలో తెలిపారు.

- 11కేవి పీఅండ్‌టీ కాలనీ ఫీడర్ పరిదిలో పీఎంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11 కేవీ పీఅండ్‌టీ కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2.30 సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.
- 11కేవీ ఉప్పల్ హిల్స్ ఫీడర్ పరిధిలో పిఎంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11 కేవీ పీర్జాదీగూడ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10.00 గంటల మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెంట్ నిలివేయబడుతుంది.
- 11కేవీ శంకర్‌నగర్ ఫీడర్ పరిధిలో పీఎంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11 కేవీ పీర్జాదీగూడ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 5.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. వినియోగదాలు సహకరించాలని ఏఈ సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు.

ఉప్పల్: శ్రీశ్రీనగర్ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ నిఖిల్ తెలిపారు.

- హబ్సిగూడ వీధి నంబర్ -8 ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్వేకాలనీ సహా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.
- సీసీఎంబీ 11కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ గణేష్ పేర్కొన్నారు.
- 11కేవీ స్నేహపురి కాలనీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.
- నాచారం 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

పేదల సొంతింటి కల సాకారం

బోడుప్పల్: పేదవాడి సొంతింటి కలను సాకారం చేద్దామని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్‌లోని 24, 25 డివిజన్లలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డితో కలిసి ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణదారులు త్వరగా ఇళ్ల నిర్మించుకుంటే చెక్కులు ఇప్పిస్తామని వివరించారు. డివిజన్లలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుందని, వీటివల్ల ప్రతి పేదవాడి కడుపు నిండుతుందన్నారు. మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, బీ- బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, నాయకులు రాములు, రాసాల వెంకటేష్‌యాదవ్, గుర్రాల వెంకటేష్, విశ్వంగుప్తా, వెంకటేష్, యాదగిరి పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

బోడుప్పల్: సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు ఆదివారం అంబేడ్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు. నర్సింహారెడ్డి, అజయ్‌యాదవ్, కల్యాణ్‌కుమార్, కిశోర్‌గౌడ్, జంగారెడ్డి, హరినాథ్ రెడ్డి తదితరులున్నారు.

మహిళ అదృశ్యం



సత్యలక్ష్మి

అల్వాల్: మహిళ అదృశ్యమైన ఘటన నేరెడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వినాయక్‌నగర్ దీన్‌దయాల్‌నగర్‌లో నివసించే దాసాని రఘోత్తమ్‌రెడ్డి, భార్య సత్యలక్ష్మి (25)లకు తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈనెల 8న ఇంట్లో గొడవ జరగడంతో భార్య ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం వెతికినా లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగదాంబ ఆలయంలో ‘భోగ్ భండార్’



ఘట్‌కేసర్: ఘణపురంలోని ఫకీర్ టిక్యా తండాలో కొలువైన జగదాంబదేవీ సహిత సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ఆదివారం జెండా పూజ సందర్భంగా ‘భోగ్ భండార్’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ బీ- బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్‌లు నానావత్ రూప్‌సింగ్‌నాయక్, బద్దం గోపాల్‌రెడ్డి, స్థానిక నేతలు రాజునాయక్, హుస్సేన్, సురేష్‌నాయక్, కిషన్, సురేష్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



పనులను పరిశీలిస్తున్న నాచారం కార్పొరేటర్ శాంతి

మల్లాపూర్: నాచారం సాయినగర్ కాలనీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని నాచారం కార్పొరేటర్ శాంతి అన్నారు. ఆదవారం నాచారం సాయినగర్ కాలనీలో ఆమె పర్యటించిన ఆమె సొంత ఖర్చులతో 20 మీటర్ల ఆర్‌సీబీ స్లాబ్‌ను తొలగింపజేశారు. త్వరలోనే డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడతామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. స్థానిక నేతలు కట్ట బుచ్చన్నగౌడ్, చంద్రశేఖర్, స్వామి, రూప తదితరులున్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మల్లాపూర్: డివిజన్ పరిధిలోని భవానీనగర్ కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్‌కుమార్ బస్తీబాట చేపట్టారు. కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానరోడ్డు, స్పీడ్ బ్రేకర్లు, డ్రైనేజీ తదితర సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా.. అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నర్సింహ, కటకం సురేష్, బాబు, నిర్మలదేవి, శ్రీమన్నారాయణ, సిద్దేశ్వర్, పన్వార్, సతీష్ కాంగ్రెస్ నేతలు వీరాస్వామి, సుదర్శన్, శ్రీకాంత్‌రెడ్డి, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



భవానీనగర్‌లో పర్యటిస్తున్న నెమలి అనిల్‌కుమార్ తదితరులు

ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ చేతన

రామంతాపూర్ : హబ్సిగూడ డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం కమ్యూనిటీహాల్‌లో యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ కక్కిరేణి చేతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాలను పేద, మధ్యతరగతి ప్రజలు ఉపయోగించుకుని లబ్ధిపొందాలని సూచించారు. యశోద ఆసుపత్రి నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ గుండె తదితర వ్యాధుల నిర్ధారణ పరీక్షలతో పాటు సూచనలు చేయడం అభినందనీయమన్నారు. సంక్షేమ సంఘం ప్రతినిధులు మూర్తి, గాదె సత్యనారాయణ, కనిగిరి ప్రసాద్, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

కుషాయిగూడ: ఆగస్టు 19 నుంచి 22 వరకు నిర్వహించ తలపెట్టిన సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు దామోదర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు, హామీల అమలులో విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రతి కార్యకర్త, నాయకుడు మహాసభల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శంకర్‌రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి సత్యప్రసాద్, రాజమౌళి, ఎల్లయ్య, జ్యోషికుమార్, విశాల్, గిరిబాబు, దుర్గాప్రసాద్, శేఖర్, విజయ్, సంజయ్ తదితరులున్నారు.

ఉప్పల్: సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆదివారం ఉప్పల్‌లో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర సమితి సభ్యులు దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు నిరంతరం పోరు సల్పిస్తారన్నారు. కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలో జరగనున్న సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ ఈసీఐఎల్ నుంచి హెచ్‌బీ కాలనీ, మల్లాపూర్, నాచారం, హబ్సిగూడ ఉప్పల్ మీదుగా సాగింది. అనంతరం ఉప్పల్‌లోని అంబేడ్కల్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా కార్యవర్గసభ్యులు ఎస్. శంకర్‌రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, సత్యప్రసాద్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

‘సమాచార హక్కు చట్టంతో అవినీతిని నిర్మూలించాలి’



శామీర్‌పేట్: సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి ప్రభుత్వంలో అవినీతిని ఎదుర్కోవడానికి ప్రజలను ప్రోత్సహించడం కమిటీ ముఖ్య ఉద్దేశమని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డా.చంటి ముదిరాజ్ అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట బృందావన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా కార్యాచరణ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అనేది సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడానికి, పౌరులకు సమాచారాన్ని పొందే హక్కును ఉపయోగించడంలో సహాయపడటానికి ఏర్పడిన కమిటీ అన్నారు. ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, సమర్థవంతంగా అమలు చేయడానికి, పర్యవేక్షించడానికి ప్రభుత్వంతో కలిసి కమిటీ పనిచేస్తుందన్నారు. ఈ సదస్సుకు మేడ్చల్ జిల్లా కన్వీనర్ రామకృష్ణముదిరాజ్ అధ్యక్షత వహించారు. కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్. దిలీప్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపినాథ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అశోక్, అధికార ప్రతినిధి నాగరాజు, ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌గౌడ్, జిల్లా ఇన్‌చార్జ్ భాస్కర్‌నాయక్, జిల్లా నాయకులు మధు, రఘుపతి, జంగయ్య, నవీన్, వినోద్, వెంకటేశం, మనోహర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



కీసరలో జ్ఞానమాలలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, అంబేడ్కర్ సంఘం సభ్యులు

కీసర: బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని కీసర ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. కీసర మండలం అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 180వ జ్ఞానమాల కార్యక్రమానికి కీసర ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ హాజరై అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సై వెంకటేష్, అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, కోశాధికారి శ్యామ్‌కుమార్, కార్యదర్శులు శంకరయ్య, సుధాకర్, మాజీ ఎంపీటీసీలు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, జంగయ్యయాదవ్, బాల్‌రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ రాజలింగం, బీఆర్‌ఎస్ నేతలు శ్రీధర్‌రెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: ప్రబుద్ధ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్‌లోని డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అంకుషాపూర్ మాజీ సర్పంచ్ బత్తుల రామలింగంగౌడ్ పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశయాలను అందరూ అనుసరించాలన్నారు. అంబేడ్కర్ అభిమాన సంఘాల ప్రతినిధులు మేకల దాస్, కట్టూరి నర్సింగ్‌రావు, సత్యం, మీసాల రాజేష్‌కుమార్, సురేష్, సుధాకర్, అశోక్, లలితప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం